8వ పాఠం ఫిబ్రవరి 12-18

# యేసు నూతన నిబంధనకు మధ్యవర్తి

## సబ్బాతు మధ్యాహ్నము ఫిబ్రవరి 12

**ఈ వారమునకు చదువ వలసిన వచనములు : హెబ్రీ 7:11-19; 8:10-12; యిర్మీయా 31:31-34; హెబ్రీ 8:1-6; నిర్గమ 24:1-8; యెహెజ్కేలు 36:26,27.**

**కంఠతవచనం : "ఈయనయైతే ఇప్పుడు మరి యెక్కువైన వాగ్దానములను బట్టి నియమింపబడిన మరి ఎక్కువైన నిబంధనకు మధ్యవర్తియైయున్నాడు గనుక మరి శ్రేష్టమైన సేవకత్వము పొందియున్నాడు" (హెబ్రీ 8:6).**

ఒక పరిపూర్ణమైన జీవితమును జీవించుట ద్వారాను మరియు మన స్థానములో మరణించుట ద్వారాను యేసు ఒక నూతన మరియు దేవునికిని మరియు మనకును మధ్యవున్న ఒక శ్రేష్టమైన నిబంధనకు మధ్యవర్తిత్వము వహించెను. మన పాపములు మరణ శిక్షను కోరగా ఆయన మరణము ద్వారా యేసు ఆ మరణ శిక్షను కొట్టివేసి ఒక నూతన నిబంధన సాధ్యమయ్యేటట్లు చేసెను.

ఈ సత్యమును గూర్చి హెబ్రి 10:5–10లో వివరించబడినది. నిబంధన ప్రకారము అవసరమైన పరిపూర్ణ విధేయతను యేసు ప్రత్యక్షపర్చెను. సంపూర్ణ విధేయతను దేవునికి చూపించాలని మెస్సీయాకున్న కోరికను 40వ కీర్తనలో చూపించబడెను.

"అప్పుడు పుస్తకపు చుట్టలో నన్ను గూర్చి వ్రాయబడిన ప్రకారము నేను వచ్చియున్నాను. నా దేవా నీ చిత్తము నెరవేర్చుట నాకు సంతోషము. నీ ధర్మశాస్త్రము నా ఆంతర్యములో నున్నది" (కీర్తనలు 40:7,8). పూర్వోత్తర సందర్భమును బట్టి చూచిన యెడల "నీ చిత్తము నెరవేర్చుట" అనే పదజాలము దేవుని యొక్క చిత్తమునకు మానవ ధర్మము ప్రకారము విధేయత చూపించవలసియున్నదని వివరిస్తుంది. జంతువుల బలియర్పణ ద్వారా పాపము పరిహరింపబడని కారణము చేత క్రీస్తు చేసిన బలియర్పణ దేవుని చిత్తమును నెరవేర్చియుందని హెబ్రీ పత్రిక యొక్క గ్రంథకర్త వివరిస్తున్నాడు. ది ఎస్‌డి ఎ బైబిల్ వ్యాఖ్యానము, సంపుటి 7, పుట 460.

యేసు నరావతారిగా అవతరించిన సందర్భమును బట్టి పౌలు దృష్టిలో ఈ కీర్తన ప్రత్యేక ప్రాధాన్యతను పొందింది. నూతన నిబంధన యొక్క విధేయతలకు యేసు ఒక రూపమునిచ్చాడు. ఆయన మనకు మాదిరి. ఆయన మరణమ వలననే కాకుండా, ఆయన చూపిన పరిపూర్ణ విధేయతను బట్టి మనము రక్షింపబడినాము.

– ఫిబ్రవరి 19 సబ్బాతు నాడు ఈ పాఠము అధ్యయనము చేయుటకు సిద్దపడవలెను.

ఆదివారం ఫిబ్రవరి 13

## నూతన నిబంధన యొక్క అవసరము

**హెబ్రీ 7:11–19 చదువుడి. ఎందువలన నూతన నిబంధన అవసరమైనది?**

హెబ్రీ పత్రిక ప్రకారము యేసు మెల్కీసెదెకు క్రమము చొప్పున యాజకుడుగా నియమింపబడెను. అనగా ఒక నూతన నిబంధనకు ప్రారంభోత్సవం జరిగిందని అర్థము. లేవీయులకు ఇవ్వబడిన యాజకత్వ విధానమునుబట్టి పాత నిబంధన ఇవ్వబడెను (హెబ్రీ 7:11). దేవునికిని మరియు ఇశ్రాయేలీయులకును మధ్య లేవీయులు యాజకులు, మధ్యవర్తులుగా సేవలందించారు. యాజకత్వ బాధ్యతను స్వీకరించుటకు ఇతరుల కెవ్వరిని దేవుని ధర్మశాస్త్రము అనుమతించలేదు. అందుచేత యాజకత్వములో మార్పు వచ్చిందంటే, యాజకత్వమునకు సంబంధించిన చట్టములో కూడా మార్పు సంభవించియుంటుందనియు, అదే సమయములో నిబంధనలో (ఒడంబడిక) కూడా మార్పు సంభవించియుంటుంది (హెబ్రీ 7:12,18,19).

పాతనిబంధనలో ఉన్న సమస్య ఏమంటే, అది పరిశుద్ధతను ఇవ్వలేకపోయినది (హెబ్రీ 7:11) పౌలు ఇక్కడ లేవీయుల యాజకత్వమును గూర్చి మరియు దానియొక్క సేవను గూర్చి మాట్లాడుచున్నాడు. వారు అర్పించిన జంతు బలుల ద్వారా నిజమైన పాపశుద్ధీకరణ లేక దేవుని యొద్దకు ప్రవేశము లేకుండా పోయినది (హెబ్రీ 10:1–4; 9:13; 14; 10:19–23).

నూతన ఒడంబడిక యొక్క అవసరము ఉన్నదని పేర్కొనబడినదంటే దేవుడు ఇశ్రాయేలుకు పాత ఒడంబడికను యిచ్చినపుడు వారికి అన్యాయము చేసాడని దాని అర్థము కాదు. లేవీయులు చేసిన పరిచర్య మరియు గుడారపు సేవలు రూపొందించబడినప్పుడు ఇశ్రాయేలీయులు విగ్రహారాధనలో చిక్కుకొనకుండా ఉండుట కొరకును, మరియు భవిష్యత్తులో యేసు చేయబోవు పరిచర్యను వారికి తెలియపర్చుటకును ఉద్దేశింపబడినవి. అర్పించబడిన బలులు "రాబోవుచున్న మేలుల ఛాయ" అని హెబ్రీ పత్రిక నొక్కి చెప్పుచున్నది (హెబ్రీ 10:1).

బలియర్పణలు యేసును సూచించుటవలన ప్రజలు వారి యొక్క విశ్వాసమును, నిరీక్షణను, "లోక పాపమును మోసికొనిపోవు దేవుని గొఱ్ఱెపిల్ల వైపు త్రిప్పుటకు సహాయపడినది" (యోహాను 1:29ని యెషయా 53తో పోల్చి చూడుడి). ఇదే విషయాన్ని పౌలు బోధిస్తూ "మనము విశ్వాస మూలమున నీతిమంతులమని తీర్చబడునట్లు క్రీస్తు నొద్దకు మనలను నడిపించుటకు ధర్మశాస్త్రము మనకు బాలశిక్షకుడాయెను (గలతి 3:24). లేక విశ్వసించు ప్రతివానికి నీతి కలుగుటకై క్రీస్తు ధర్మశాస్త్రమునకు సమాప్తియైయున్నాడు" (రోమా 10:4)

చివరికి మంచివి మరియు పరిపూర్ణమైనవియునైన పది యాజ్ఞలు కూడా రక్షణను అనుగ్రహించలేవు (రోమా 3:20–28; 7:12–14) అవి పరిపూర్ణమైన నీతిని వివరించేవే గాని, నీతిని అనుగ్రహించలేవు. అనగా అద్దములో చూచుకొనుట ద్వారా ముఖము మీదున్న ముడతలు ఏవిధముగా తొలగిపోవో ఆజ్ఞలు చేసే పని కూడా అట్టిదే. పరిపూర్ణమైన నీతిని పొందుటకు యేసు అవసరమైయున్నాడు.

**ఆజ్ఞలు మనలను ఎందుకు రక్షించలేవు? ఆజ్ఞలన్నింటిని గైకొని ఎటువంటి పొరపాటు చేయనప్పటికి అవి మనలను ఎందుకు రక్షించలేవు?**

**సోమవారం** **ఫిబ్రవరి 14**

## క్రొత్తది మరియు తిరిగి ప్రారంభించినది

**హెబ్రీ 8:10–12ను ద్వితియో 6:4–6; 30:11–14 మరియు యిర్మీయా 31:31–34తో పోల్చి చదవండి. నూతన నిబంధనను గూర్చి ఇది మనకేమి బోధిస్తున్నది?**

హెబ్రీ పత్రికలో పేర్కొనబడిన నూతన ఒడంబడికకు సంబంధించిన వాగ్దానము యిర్మీయా గ్రంథమునకు సూచించుచున్నది. యిర్మీయా ప్రకారము క్రొత్త నిబంధనను గూర్చి దేవుని యొక్క వాగ్దానము నిజముగా క్రొత్తదేమీ కాదు. దానిని మొదటగా మోషే ద్వారా దేవుడు ఇశ్రాయేలుతో చేసి, దానినే ఇపుడు తిరిగి పునరుద్దరణ చేస్తున్నాడు లేక క్రొత్తదిగా నవీకరించుచున్నాడు (యిర్మీయా 31:31–34) క్రొత్తది అనుటకు వాడిన హీబ్రూ పదము “హదస్సహ్” నకు పునరుద్దరణ చేయుట లేక “అప్పుడే చేసినట్లు” అనే అర్థము కలిగియున్నది.

పాతనిబంధనను ఇశ్రాయేలు ప్రజలు గైకొనలేదు (హెబ్రీ 8:8,9) అయితే పొరపాటు నిబంధనలో లేదు గాని దానిని గైకొనవలసిన ప్రజలలో పొరపాటు ఉన్నది. ఇశ్రాయేలు గనుక రాబోవు మెస్సియాకు సంబంధించిన చిహ్నములను గుర్తు పెట్టుకొని ఆయన యందు విశ్వాసము కనుపర్చిన యెడల వారు దానిని మీరేవారు కాదు. అయితే ఇశ్రాయేలు చరిత్రంతటిలోను అనేక మంది విశ్వాసులు వారి హృదయములలో ధర్మశాస్త్రము నిలిచియుండుట వలన వారిలో నిబంధన యొక్క లక్ష్యములు నెరవేరియున్నవి (కీర్త 37:31; 40:8; 119:11; యెషయా 51:7).

పాతనిబంధనను క్రొత్తనిబంధనగా పునరుద్దరించబడుట వలన అది ఒక నూతన నిబంధన అనే భావము ఏర్పడియున్నది. నూతన నిబంధన విషయములో, యిర్మీయా యొక్క వాగ్దానము ప్రకారము ఇశ్రాయేలీయులు ఐగుప్తు నుండి విడుదల పొందక పూర్వము ఉన్న పరిస్థితులను వివరించుచున్నది. ఆ పరిస్థితుల నుండి వెలుపలికి వచ్చిన తరువాత ఒక ప్రజలుగా దేవునితో చేసుకొనిన నిబంధనను అనేకమార్లు వారు దేవునికి దూరమైపోవుట వలన వారి పక్షమునుండి గైకొనాలనే మనస్సు లేక పోవుట వలన అనేకమార్లు దానిని మీరియున్నారు (యిర్మీయా 13:23).

ఆ పరిస్థితిలో దేవుడు వారి దేశములో ఒక నూతన కార్యము జరిగింతునని వాగ్దానము చేసెను (యిర్మీయా 31:22). ఈ నిబంధన దేవుడు వారి పితరులతో చేసిన నిబంధనవంటిది కాదని (యిర్మీయా 31:32) చెప్పెను. ప్రజల యొక్క అవిశ్వాసము వలన దేవుడు మోషేతో చేసిన నిబంధన వాగ్దానములు ఎప్పటికి నెరవేరలేదు. ఇప్పుడైతే దేవుని కుమారుడిచ్చిన హామీని బట్టి (హెబ్రీ 7:22) దేవుడు తన నిబంధన లక్ష్యములను నెరవేర్చనైయున్నాడు. అనగా దేవుడు తన ఆజ్ఞలను మార్చుకున్నాడని లేక తన నియమాల విలువను తగ్గించాడని కాదు గాని ఆయన పంపించిన తన కుమారుడిచ్చిన హామీని బట్టి వాటిని నెరవేర్చనైయున్నాడు (హెబ్రీ 22; 6:18-20). అందువలన యేసు మన నిమిత్తము ఆయన శాపమగుట ద్వారా ఆయన ఆ దీవెనలు నెరవేర్చెను (గలతి 3:13).

**2 తిమోతి 2:13 చదువుడి. దేవుడు తన ప్రజల యెడల చూపించిన విశ్వాస్యతను బట్టి ఇతరులతో మన బాంధవ్యములు మరియు మన ప్రణాళికలు ఏవిధముగా ఉండాలని మనము నేర్చుకొనగలము?**

**మంగళవారం** **ఫిబ్రవరి 15**

## క్రొత్తనిబంధనకు ఒక శ్రేష్టమైన మధ్యవర్తి ఉన్నాడు

**హెబ్రి 8:1-6 చదువుడి. యేసు ఎందువలన నిబంధనకు శ్రేష్టమైన మధ్యవర్తి అయ్యాడు?**

మెసిటస్ (మధ్యవర్తి) అనే గ్రీకు పదము 'మెసోస్' (మధ్యన) అనే పదమునుండి పుట్టినది. మధ్యన నడచేవారు లేక నిలువబడే వారిని ఉద్దేశించి ఈ పదము వాడబడేది. అది ఒక సాంకేతిక పదము. ఈ క్రింద వివరించిన ఒకటి రెండు బాధ్యతలను నెరవేర్చే వ్యక్తిని ఆ పదము సూచిస్తుంది.

1. రెండు లేక అంతకన్నా ఎక్కువ వ్యక్తులు లేక పక్షముల మధ్య మధ్యవర్తిగా ఉండుట.
2. ఒక వ్యాపారములో బేరమును లేక వ్యవహారమును కుదుర్చువారు.
3. ఆ మాటకున్న అర్థమునకు సరిపడే విధముగా న్యాయసంబంధమైన వివాదములో ఒక సాక్షిగా ఉండడమే.
4. ఒక ఒప్పందమును అమలుపర్చే విషయములో ఇరు పక్షాల మధ్య ఒక పక్షమునకు మద్దతుగా జామీను ఉండేవాడు.

"మీడియేటర్" (మధ్యవర్తి) అనే ఇంగ్లీషు పదము గ్రీకు పదము 'మెసిటస్' ప్రకారము పైన సూచించిన వాటిలో మొదటి రెండు లేక మూడు ఉపయోగములపై దృష్టిని పెడుతుంది. అయితే హెబ్రీ పత్రిక ప్రకారము, నాల్గవ ఉపయోగమునకు ప్రాధాన్యతను ఇస్తున్నట్లు కనిపిస్తుంది. యేసును "మధ్యవర్తి" అనే భావముతో చూడకుండా, ఆయనను ఇరు పక్షాల మధ్య ఒక పక్షమునకు మద్దతుగా జామీను ఉండేవానిగా హెబ్రీ పత్రిక వివరించుచున్నది.

దాని ప్రకారము యేసు క్రొత్తనిబంధనను అమలుపర్చుటకు “పూచీదారుడుగా” హీబ్రూ పదము వివరిస్తుంది. ఆ పూచీ దారుడైన యేసు నిబంధన వాగ్దానములు నెరవేరునట్లు సహాయపడును (హెబ్రీ 7:22).

క్రీస్తు యొక్క మరణము ఇశ్రాయేలుతో మొదట చేసుకున్న నిబంధనలో ఉన్న హక్కులను సంతృప్తిపరచినందున (ఏదెనులో ఉన్న మొదటి మానవులను కలుపుకొని) క్రొత్తనిబంధన వ్యవస్థ స్థాపించుటకు సాధ్యమైంది. మొదటి నిబంధనను మీరుట వలన ఎదురైన న్యాయపరమైన బాధ్యతలను యేసు పూచీదారుడుగా తన మీద మోపుకున్నాడు. ఇంకొక విధముగా చెప్పాలంటే, యేసు పరలోకమునకు హెచ్చించబడుట వలన మానవులకు దేవుడు చేసిన వాగ్దానములు నెరవేరతాయి అనే భరోసాను ఆయన కల్పించాడు (హెబ్రీ 6:19, 20). దేవుని యొక్క వాగ్దానములు నిజమైనవి. నెరవేర్చదగినవి కాబట్టి యేసు వాటికి జామీనుగా నిలబడ్డాడు. యేసును పునరుత్థానునిగా చేసి దేవుడు తన కుడి పార్శ్వమును ఆయనను కూర్చుండబెట్టుకొనుట ద్వారా, ఆ తండ్రియైన దేవుడు మనలను అదే మరణమునుండి లేపి (పునరుత్థానులుగా చేసి) ఆయన చెంతకు మనలను చేర్చుకుంటాడని చూపించాడు.

యేసు పరలోకపు గుడారములో పరిచర్య చేయుచున్నందునను మరియు ఆయన కొరకు పరిపూర్ణమైన బలియర్పణగా చేయబడినందున ఆయన మోషేకంటే ఉన్నతమైన మధ్యవర్తి అయ్యాడు (హెబ్రీ 8:1-5; 10:5-10). మోషే యొక్క ముఖము దేవుని యొక్క మహిమను ప్రతిబింబించింది (నిర్గమ 34:29-35) అయితే యేసు దేవునియొక్క మహిమయై యున్నాడు (హెబ్రీ 1:3; యోహాను 1:14). మోషే దేవునితో ముఖాముఖిగా మాట్లాడెను (నిర్గమ 33:11) అయితే దేవుని వాక్యమైన యేసు శరీరధారియై మన మధ్యన నివసించెను (హెబ్రీ 4:12, 13; 1:1-3, 14).

**విధేయత చూపించుట ద్వారా నిబంధన యొక్క అవసరములను క్రీస్తు తృప్తికరముగా నెరవేర్చెను. దీని ప్రకారము మన జీవితములో విధేయత యొక్క పాత్ర ఏమిటి? అది ఇంకను ఎందుకంత ప్రాధాన్యత కలిగియున్నది?**

**బుధవారం** **ఫిబ్రవరి 16**

## శ్రేష్టమైన వాగ్దానములు కలిగిన క్రొత్తనిబంధన

పాతనిబంధన కన్నా నిబంధనలు ఘనమైన ప్రతిఫలములను ఇచ్చే శ్రేష్టమైన వాగ్దానములున్నవని మనము ఆకర్షితులమయ్యే పరిస్థితి ఉండవచ్చును (పరలోక సంబంధమైన మాతృభూమి శాశ్వత జీవితము మొ) అయితే ఇక్కడ మరుగుపడిన సత్యము ఏమిటంటే దేవుడు మనకు ఇస్తానని చెప్పిన ఇవే ప్రతిఫలములను ఇచ్చే వాగ్దానములను పాతనిబంధన విశ్వాసులకు పేర్కొనబడిన శ్రేష్టమైన వాగ్దానములు అంటే వేర్వేరు రకాలైన వాగ్దానములు

అని అర్థము. దేవుడు, ఆయనే స్వయముగా ప్రథమ యత్నము చేసి ఇశ్రాయేలీయులను ఐగుప్తు నుండి విడుదల చేసి వారిని వాగ్దానభూమిలోనికి నడిపిస్తానని వాగ్దానము చేసెను.

**నిర్గమ 24:1-8ను హెబ్రి 10:5-10తో పోల్చి చూడుడి. ఈ రెండు వాగ్దానముల మధ్య ఉన్న సారూప్యములు మరియు బేధములు ఏమిటి?**

దేవునికిని, ఇశ్రాయేలుకు మధ్య జరిగిన నిబంధన రక్తముతో స్థిరపరచబడినది. ఆ రక్తమును బలిపీఠముపైన మరియు క్రింద ప్రోక్షింపబడినది. ప్రభువైన దేవుడు వారితో మాట్లాడిన అన్ని విషయాలకు విధేయత చూపిస్తామని ఇశ్రాయేలు ప్రజలు ఆయనకు వాగ్దానము చేసిరి.

"నిత్య జీవమును పొందుటకు మన ఆది తల్లిదండ్రులు దేవుని ఆజ్ఞలకు పరిపూర్ణమైన విధేయతను చూపించి, నీతిని కాపాడుకొనిన యెడల వారు నిత్యజీవమును పొందుదురు అనే నియమము వారికి ఇవ్వబడినట్లే మనకు కూడా అదే నియమము ఇవ్వబడినది. ఈ నియమమును పాటిస్తే తప్ప వేరొక నియమమును పాటించుట ద్వారా నిత్య జీవము అనుగ్రహించబడదు. ఒకవేళ అలా జరిగినట్లయితే, అనగా వేరే నియమమును పాటించినచో విశ్వమంతటిలో ఉన్న ఆనందము అపాయములో పడిపోతుంది. అప్పుడు మార్గము పాపము చేయుటకు తెరవబడుతుంది" -ఎలెన్ జి వైట్, క్రీస్తు యొద్దకు మెట్లు, పుట 62.

దేవుడు తన కుమారుని ఈ లోకమునకు అనుగ్రహించి ఇక్కడ ఆయనను జీవింపచేసి, నూతన నిబంధన వాగ్దానములు ఆయనయందు నెరవేరునట్లు చేయుటయేగాక, మనము యేసునందు విశ్వాసముంచునట్లు ఆయనను మనకు అనుగ్రహించెను. యేసు చూపించిన విధేయతను బట్టి నిబంధన వాగ్దానములకు ఆయన ఉత్తరవాదిగా ఉండెను. హెబ్రీ 7:22) ముందుగా నిబంధన దీవెనలను దేవుడు ఆయనకు అనుగ్రహించెను. అటు తరువాత అవి మనకు ఇవ్వబడును. ఆయనలో ఉన్నవారు (క్రీస్తులో) ఆయనతో కలిసి ఆ వాగ్దానములను అనుభవిస్తారు. రెండవదిగా, దేవుడు తన పరిశుద్ధాత్మను మనకిచ్చి, ఆయన ధర్మశాస్త్రమును గైకొనునట్లు మనలను శక్తిమంతులునుగా చేయును.

**నిబంధన కోరే విషయాలను క్రీస్తు నెరవేర్చెను. అందువలన మనకు దేవుడు చేసిన వాగ్దానములు నెరవేరునా లేదా అనే అనుమానము పడవలసినది లేదు. ఇది 2కొరింథి 1:20-22ను మనము అర్థము చేసుకొనుటకు ఎట్లు సహాయపడుతుంది? మనము ఇక్కడ ఎటువంటి నిరీక్షణను చూడగలము?**

గురువారం ఫిబ్రవరి 17

## హృదయము యొక్క సమస్యను నూతన నిబంధన పరిష్కరించెను

**యిర్మీయా 31:33 మరియు యెహెజ్కేలు 36:26, 27లో వున్న క్రొత్త నిబంధన**

**వాగ్దానములను పోల్చి చూడుడి. అవి ఏవిధముగా సంబంధము కలిగియున్నవి?**

దేవుడు మొదటి నిబంధన పత్రమును రాతి పలకల మీద వ్రాసి తన ప్రజలతో చేసుకున్న నిబంధనకు ఒక ప్రాముఖ్యమైన సాక్షిగా వాటిని నిబంధన మందసములో భద్రపర్చెను. (నిర్గమ 31:18; ద్వితియో 10:1-4) రాతి పలకల మీద వ్రాసిన పత్రములు పగిలిపోవచ్చును మరియు యిర్మీయా అనుభవపూర్వకముగా తెలుసుకున్నట్లు కాగితపు చుట్టలనైతే ముక్కలుగా కోసి తగులపెట్టవచ్చును (యిర్మీయా 36:23).

అయితే ఇప్పుడు క్రొత్త నిబంధనలో దేవుడు తన ధర్మశాస్త్రమును ప్రజల యొక్క హృదయములలో వ్రాయమని సెలవిచ్చాడు. హృదయమనగా మనస్సుకు సూచించుచున్నది. మనస్సు జ్ఞాపకముంచుకొనుటకును, అర్ధము చేసుకొనుటకు ఉపయోగపడే అవయవమై ఉంది (యిర్మీయా 3:15; ద్వితి 29:4) మరీ ముఖ్యముగా తెలివిగల తీర్మానములు తీసుకొనుటకు సహాయపడుతుంది (యిర్మీ 3౦10; 29:3).

ఈ వాగ్దానము ద్వారా అందరి దృష్టికి చట్టమును గూర్చి జ్ఞానము అందుబాటులోకి రాలేదు. ప్రజలందరి తలంపులలో మార్పును తీసుకొని రావలసిన అవసరము కూడా ఉంది. ఇశ్రాయేలు కున్న సమస్య ఏమిటంటే "యూదా పాపము ఇనుప గంటముతో వ్రాయబడియున్నది. అది వజ్రపు మొనతో లిఖింపబడియున్నది. అది వారి హృదయములనెడి పలకల మీద చెక్కబడియున్నది (యిర్మీ 17:2). వారు హృదయ కాఠిన్యముతో జీవిస్తున్నారు. (యిర్మీయా 3:10; 23:17). అందుచేత వారికి న్యాయము చేయుట అసాధ్యమైన విషయము (యిర్మీ 13:23).

ధర్మశాస్త్రము లేక చట్టము మార్పు చేయబడుతుంది అని యిర్మీయా ప్రకటించలేదు. ఎందువలనంటే ఇశ్రాయేలుకు చట్టముతో సమస్యలేదు గాని, వారికి వారి హృదయములో ఉన్నది. ఇశ్రాయేలుకు దేవుడు చేసిన దానికి బదులుగా వారు కృతజ్ఞతాభావముతో స్పందిస్తారని తలంచి, తన ప్రేమను మరియు సంరక్షణను చూపించుటకు వారికి పదియాజ్ఞలను ఇవ్వడము జరిగినది (నిర్గమ 20:1,2) దేవుని ధర్మశాస్త్రమునకు, విధులకు ఇశ్రాయేలు విధేయత చూపించాలని దేవుడు కోరాడు. కృతజ్ఞతతో కూడిన విధేయత ఆయన యెడల చూపాలని కోరుకున్నాడు.

మనకు కూడా అదే నియమము వర్తిస్తుంది. నూతన నిబంధన యొక్క ఆరంభమునకు మన యెడల యేసుకున్న ప్రేమ, ఆయన మరణము ద్వారా చూపించాడు. (లూకా 22:20) ప్రేమకు సూచనగా నిజమైన విధేయత హృదయములో నుండి వస్తుంది (మత్తయి 22:34-40). విశ్వాసియొక్క జీవితములో పరిశుద్ధాత్మ ద్వారా దేవుడు మన మీద తన ప్రేమను కుమ్మరిస్తాడు. (రోమా 5:5; గలతీ 5:22).

**క్రీస్తు యొక్క మరణమును గూర్చి పురాతన ఇశ్రాయేలు అర్ధము చేసుకొనక పూర్వమే వారు దేవునిని ప్రేమించారు. వారికన్నా అధికముగా మనము దేవునిని ఎందుకు ప్రేమించుటలేదు?**

శుక్రవారం ఫిబ్రవరి 18

## అదనపు అధ్యయనము

దేవుని స్వరూపములోనికి మన హృదయమును మార్చుకున్నపుడు, దైవ సంబంధమైన ప్రేమ, మన హృదయములో నాటింపబడినపుడు, దేవుని ఆజ్ఞలను జీవితములో అనుసరించలేమా? అప్పుడు క్రొత్తనిబంధన వాగ్దానము నెరవేర్చబడును. నా ధర్మవిధులను వారి హృదయము నందుంచి వారి మనస్సు మీద వాటిని వ్రాయుదును అని చెప్పెను (హెబ్రి 10:16). హృదయమునందు ధర్మవిధులు వ్రాయబడినప్పుడు అవి జీవితమును మార్చివేయదా? విధేయత కలిగియుండుట నిజమైన శిష్యరికమునకు ఒక గురుతైయున్నది. మన మాయన ఆజ్ఞలను గైకొనుటయే దేవుని ప్రేమించుట. ఆయన ఆజ్ఞలు భారమైనవికావు "ఆయనను ఎరిగియున్నామని చెప్పుకొనుచు ఆయన ఆజ్ఞలను గైకొననివాడు అబద్దికుడు వానిలో సత్యములేదు" (1యోహాను 5:3; 2:4). విశ్వాసము ద్వారా మాత్రమే క్రీస్తు యొక్క కృపకు పాత్రులగుదురు. అది మనలను విధేయులుగా చేయును.

"నీవు యేసుకు సమీపముగా వచ్చినట్లయితే నీలో ఎక్కువ దోషములు కనిపిస్తాయి. నీ దృష్టి స్పష్టముగా ఉంటుంది. ఆయన పరిపూర్ణమైన స్వభావము ద్వారా మనలోని అసంపూర్ణతలు కనిపిస్తాయి. సాతాను కలుగజేయు భ్రమలు తొలగిపోతాయి. దేవుని యొక్క ఆత్మకున్న ప్రభావము నిన్ను ప్రేరేపించును.

తన పాపపు స్వభావమును గుర్తించలేని హృదయములో యేసు కొరకు లోతైన ప్రేమను కలిగియుండలేదు. క్రీస్తు యొక్క కృప ద్వారా మార్పు చేయబడిన ఆత్మ ఆయన దైవసంబంధమైన స్వభావమును మెచ్చుకొనును. అయితే మనలో ఉన్న అవినీతిని మనము చూడలేనప్పుడు క్రీస్తుయొక్క ఉత్తమ స్వభావమును మనము చూడలేదని అర్థము" -ఎలెన్ జి వైట్, క్రీస్తు యొద్దకు మెట్లు, పుటలు 60, 64, 65.

## చర్చించుకొనుటకు ప్రశ్నలు

1. పైన పేర్కొనబడిన ఎలెన్ జి వైట్ యొక్క మాటలను గూర్చి ఆలోచించండి. మనము క్రీస్తుకు ఎక్కువ సమీపముగా వచ్చినట్లయితే మన దృష్టిలో మనమే ఎక్కువ పాపము చేసిన వారమవుతాము. ఆ విధముగా మనలను గూర్చి మనమే తెలుసుకొని నిరాశ చెంది విశ్వాసము నుండి తొలగి పోకుండా ఉండటకు మనము ఏమి చేయవలసియున్నది?
2. ధర్మవిధులను మన హృదయ పలకల మీద వ్రాస్తానని చెప్పిన విషయాన్ని గూర్చి ఆలోచించండి. ఒక క్రైస్తవుని యొక్క ఆధ్యాత్మిక జీవితమునకున్న అర్థము ఏమిటి? (హెబ్రీ 9:14 చూడుడి).

❖❖❖